క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా మంగళవారం ఉదయం 06గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్‌లోని 132/33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు. వినియోగదారులు, ప్రజలు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నవేద హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు సాయిప్రియ, లావణ్య, మధు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, బుగ్గ మైసయ్య, జనగాం పాండు, పల్లెర్ల వెంకటేశం, బొల్లెపల్లి అశోక్, ఎర్ర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా కైరంకొండ అశోక్

చౌటుప్పల్ : మండల ప రిధిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన సీని యర్ నాయకుడు కై రంకొండ అశోక్‌ను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ సోమవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేష్‌గౌడ్

బొమ్మలరామారం : మండలంలోని తిర్మలగిరి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బైరగోని మహేష్ గౌడ్‌ను ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియమక పత్రం అందజేశారు. బీజేపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సైదులు

తుర్కపల్లి : మండల కేంద్రానికి చెందిన ఆకుల సైదులను బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియమాక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాట పెంటయ్య, ఊట్కూరి అశోక్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శత్రు నాయక్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్ కింద పరిగణించాలి

భూదాన్‌పోచంపల్లి : ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్ కింద పరిగణించి కొనుగోలు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, కోడె బాల్‌నర్సింహ మాట్లాడుతూ మూసీ పరివాహకం పేరుతో ధాన్యాన్ని 'బీ'గ్రేడ్ కింద పరిగణించి కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు, వెండి ఆభరణాలు చోరీ

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలోని ఓ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బహదూర్‌పేటలోని గంధమల్ల లత జనగామ జిల్లా సంగరాజుపల్లిలో ఉంటున్న తన బంధువుల ఇంటికి శనివారం వెళ్లింది. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో ఎవరూ లేకపోవడం గమనించి ఇనుప రాడ్డుతో ఇంటి తాళం పగులగొట్టి డ్రెస్సింగ్ టేబుల్‌లో దాచిన రెండు తులాల బంగారు ఆభరణాలు, 25 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. లత సోమవారం ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా డ్రెస్సింగ్ టేబుల్‌లో బంగారు ఆభరణాలు కనబడలేదు. దీంతో ఆలేరు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీంను పిలిపించి ఆధారాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని ఏరియా ఆస్పత్రి సమీపంలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఏరియా ఆస్పత్రి గేట్ సమీపంలో గత 5 రోజులుగా ఒక వ్యక్తి అనారోగ్యంతో పడి ఉన్నాడు. సోమవారం ఉదయం సదరు వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుడు నలుపు రంగు టీషర్ట్, తెలుపు గీతలు కలిగిన బూడిదరంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

రామన్నపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీన్ అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అదేవిధంగా రామన్నపేట వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్‌లు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సీఈఓ జి.జంగారెడ్డి, వ్యవసాయాధికారి ఎస్. పద్మజ రమేష్, ఏపీఎం రాంప్రసాద్, మార్కెట్ సెక్రటరీ హమీద్‌వహిద్, రమేష్, మండల సమాఖ్యఅధ్యక్షురాలు రేణుక, రాణి, మహేశ్వరి, సీసీలు బాబు, నర్సిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం పక్కీరయ్య, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్, ఏఈఓ మనీషా, సీసీలు భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జలకుమారీ అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నాగయ్య, సిబ్బంది హన్మంతు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డీపీఎం సునిల్‌రెడ్డి, ప్రత్యేకాధికారి ఉష, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఇందిర, సీసీ శ్రీలత పాల్గొన్నారు.


బీబీనగర్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు


ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ నిరంజన్

మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి బి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కె. ఉమామహేశ్వర్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సింగిల్‌విండో సీఈవో కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

ముశిపట్లలో ..

మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్‌రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కల్యాకరి స్వప్న, ఏపీఎం కె.వెంకటేశ్వర్లు, సీసీ హరిబాబు, కమిటీ సభ్యులు కొల్లూరి అండాలు, ఎస్.కె.మౌలాబి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రవీణ్‌కుమార్

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీఓ శంకరయ్య, ఏపీఎం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమంలో ఏఈఓ ధరయాకర్, సీసీలు యాదయ్య, ప్రసాద్, వీరలక్ష్మి, పసునూరి లక్ష్మి, వీరస్వామి పాల్గొన్నారు.


రామన్నపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కో ఆపరేటివ్ అధికారి ప్రవీణ్


అడ్డగూడూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, ఏపీఎం


గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలి

మోత్కూరు : ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి, భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో సాగు నీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలపై పోరాడతానని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేషం, జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రాచకొండ రాములమ్మ, బుర్రు అనిల్‌కుమార్, మద్దెపురం రాజు, నర్సింహ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ.జహంగీర్

పంట రుణాలు మాఫీ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలు వెంటనే మాఫీ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రుణ మాఫీపై స్పష్టత ఇవ్వకపోవడంతో బ్యాంకు అధికారులు రైతులకు నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎండిన పంటచేలను గుర్తించి ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ నెల 3న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరయ్యే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఆయన వెంట పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, సుధీర్‌బాబు, శ్రీనివాస్, సాల్వేరు అశోక్, వెంకటేశం, సంతోష్, బండ శ్రీనివాస్‌రెడ్డి, మొగులయ్య, లక్ష్మన్, ముత్తయ్య, అల్లయ్య, లవనం రాము, ఉపేందర్, రామచంద్రారెడి పాల్గొన్నారు.


రామన్నపేట : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బీఆర్ఎస్ అవినీతితోనే కరువు

తుర్కపల్లి : గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతితోనే రాష్ట్రంలో కరువు ఏర్పడిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. తుర్కపల్లి మండలంలోని గొల్లగూడెంలో సోమవారం ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు సమస్యలు పట్టని కేసీఆర్ వారిని పరామర్శించడానికి రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసి, ఎండిన పంటలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపరించేందుకు భువనగిరి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, ఊట్కూరి అశోక్, బానోత్ శేత్రు నాయక్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, అంజనేయులు, రమేష్, సైదులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాశం భాస్కర్

సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు దోహదం


విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజోపాల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నిర్వహించిన చౌటుప్పల్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చౌటుప్పల్ ప్రాంతంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీలు తాడూరి వెంకట్‌రెడ్డి, గుత్తా ఉమాదేవి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, అంజయ్యగౌడ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రా జుగౌడ్, సుర్వి నర్సింహ గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మాతం ప్రదర్శన

భువనగిరిటౌన్ : పట్టణంలోని షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త అల్లుడు హజ్రత్ మౌలా అలి షహదత్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మాతం ప్రదర్శనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఖాజీ మహిల్లాలోని బీబీ కా అలవా నుంచి జంప్ ఖానా గూడెం అలావా మీదుగా షియా మసీదు వరకు మాతం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో షియా మౌలానా శంస్ అబ్బాస్ నక్వీ, అధ్యక్షుడు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ కల్బే హుస్సేన్, ప్రతినిధులు సయ్యద్ తఖీ హుస్సేన్, హైదర్ ఆలీ, అస్గర్, లాయఖ్ అలి, సయ్యద్ అద్నాన్ రజా,బాసిత్ అలి, అఘా మహేది తదితరులు పాల్గొన్నారు.


మాతం ప్రదర్శనలో పాల్గొన్న షియా ముస్లింలు

చలివేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని ఖిలానగర్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ భువనగిరి నుంచి బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా ఖిలానగర్ వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బాలకృష్ణతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి పట్టణ పోలీసులు తెలిపారు.

బీజేపీకి ప్రజలంతా అండగా నిలవాలి

రామన్నపేట : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలంతా అండగా నిలవాలని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య సోమవారం మండలకేంద్రంలోని 30,31వార్డుల్లో సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన మోదీకీ ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీసభ్యులు వనం అంజయ్య, దావనూరి వెంకటేశం, ముగ్గు నర్సింహ, పెండెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం లభర్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన పథకాల లబ్దిదారులను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గూదె మధుసూదన్, ఎస్సీ మోర్చా మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బరిగెల హేమలత, కొంపెల్లి గణేష్, నాయకులు కందుకట్ల అజయ్, ముక్కాముల మత్స్యగిరి, బరిగెల శేఖర్, పుల్లయ్య, రామనర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

పంట పొలాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని ఆత్మకూరు(ఎం) తిమ్మాపురంలో వరి పంటలను ఏఈఓ మనీష సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

భూదాన్‌పోచంపల్లి : అంకితభావంతో పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏఎస్ఓ నర్సిరెడ్డికి ఉద్యోగ విరమణ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి దంపతులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, ఏఈఓ నరేశ్, రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు ప్యాట లక్ష్మీపతి, కరుణాకర్, కృష్ణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే ఉంటా : దూదిమెట్ల



మాట్లాడుతున్న బాలరాజ్ యాదవ్

భువనగిరి : కేసీఆర్‌తోనే నా ప్రయాణం కొనసాగుతుందని గొర్రెల మేకల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయం సమీపంలో డీబీఆర్ యువసేన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌తోనే ఉంటూ ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై బీఆర్ఎస్ జెండా ఎగరేయాలన్నారు. సమావేశంలో డీబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దూది మెట్ల రాజేశ్వరి, డీబీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా దోపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, కమిటీ సభ్యులు ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బీసు యాదగిరి, బుర్ర యాదయ్య, గొల్లపల్లి సీతయ్య, పట్బారి అంజయ్య, పట్బారి శివ, సంతోష్, ఆనందం, తొట్ల యాదగిరి, ఎం.రామలింగం శర్మ, నాగరాజు పాల్గొన్నారు.

తిరుమలనాథ స్వామి ఆలయంలో..

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో స్వయంబు కొలువుదీరిన శ్రీ తిరుమల నాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి వారికి ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అధ్యయన ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చార్యులు, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


దోపోత్సవంలో పాల్గొన్న భక్తులు

గౌస్‌కొండలో ఇఫ్తార్ విందు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మునుకుంట్ల నరేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు అక్బర్, ఉపాధ్యక్షుడు అజ్గర్, ఇబ్రహీం, జానీ, రహీం, చాంద్‌పాషా, సమద్, మాజీ సర్పంచ్ లింగాల నర్సింహ, మర్రి పాండు రెడ్డి, వంగూరి రవి, రవి, మల్లేశ్‌గౌడ్, తస్వాన్‌రెడ్డి, రహన్యారెడ్డి, వంశీ, శ్రవన్, మధు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల : అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్ ఎం.డీ.షమీమ్‌భేగం అన్నారు. మండలంలోని మరిపడిగ, గుండాల అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాకుపాషాభేగం, అంగన్‌వాడి టీచర్లు సునీత, స్వరూప, కళమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన చామల కిరణ్‌కుమార్ రెడ్డి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిశారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్‌రెడ్డిని శాలువాతో సన్మానించి యాదాద్రీశుడి చిత్రపటాన్ని బహూకరించారు. ఆయనవెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను సోమవారం కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కలిశారు. పార్లమెంటు ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం బిక్కేరువాగులో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులు పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లంభట్ల రవీందర్‌రావు, గంగరాజు, సూర్యకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి ఎంపీటీసీ సస్పెన్షన్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిల్లాపురం ఎంపీటీసీ సభ్యురాలు కరెంటోత్ విజయదశరథను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ ఎంపీపీపై పెట్టిన అవిశ్వాసానికి హాజరు కాకుండా పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

భువనగిరి : ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ యాదవ్ అన్నారు. సోమవారం ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లోనే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి నేటికీ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయలేదన్నారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రాంచంద్రయ్య, నాయకులు రాసాల యాదయ్య, నల్లమాస నాదం,మనోజ్, మురళీ,కిరణ్, మల్లేష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

రామన్నపేట : పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు బి.రాజగోపాల్ అన్నారు. మండలంలోని ఎన్నారం ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఏనుగు ఆదిత్యారెడ్డి జన్మదినం సందర్భంగా అతడి తల్లిదండ్రులు సోమవారం పాఠశాలలో బీరువా ఏర్పాటు చేసేందుకు రూ.15వేలను అందజేశారు. కార్యక్రమంలో పల్సం భిక్షం, కూనుకంట్ల భిక్షంరెడ్డి, మూసోజు మహేశ్వరాచారి, కక్కిరేణి సురేష్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల మహోత్సవం


బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకంఠమహేశ్వర స్వామి బో నాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాఠశాల వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్ 40వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎస్. సత్యనారాయణ, ప్రిన్సిపల్ నామని భాస్కర్, ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, దయాకర్, శ్రీహరి, లలిత, అలివేలు, లత, ఝాన్సీ, రిటైర్డ్ ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు, జలేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, బస్వారెడ్డి, పట్నం కృష్ణకుమార్, లక్ష్మీనారాయణ, పాండు, వెంకటేశం, తిరుమల్‌రెడ్డి, యాదగిరి తదితరులు ఉన్నారు.

హిరణ్యకు అభినందన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలోని విజ్ఞాన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని ఆర్. హిరణ్య ఇటీవల ప్రకటించిన నవోదయ ఫలితాల్లో ర్యాంకు సాధించింది. సోమవారం ప్రిన్సిపాల్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి విద్యార్థిని హిరణ్య డీఈఓ నారాయణరెడ్డి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ర్యాంకు సాధించిన విద్యార్థినిని సన్మానించారు.

గడ్డం జ్ఞానేశ్వర్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్ర నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డం జ్ఞానేశ్వర్‌ను సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపల్లి సురేష్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురెళ్ల యాదగిరి, పి.జగన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

భువనగిరిటౌన్ : రంజాన్ పండుగ పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్, ఎండీ శానూర్ బాబా, ఎండీ ఇస్తియాక్, అహ్మద్, అహ్మద్, హుస్సేన్, సలీం గయాజ్ అహ్మద్, సిరాజ్ పాల్గొన్నారు.